# ఏరు నెమరేసింది

## ఇచ్ఛాపురపు రామచంద్రం

ఆ సాయంత్రం వర్షం వొచ్చి — తొందరగా చీకటి పడిపోయింది. తొందరగా చీకటిపడి — రాత్రి తొందరగా అర్ధరాత్రి అయిపోయింది. తొందరగా ముదిరిన రాత్రికి — ఏటికి నిద్దరొచ్చేస్తాంది. పలకరిద్దామంటే ఆకాశంలో చుక్కలే లేవు, చందమామా లేదు. ఆకాశానికీ చలేస్తూంది కాబోలు నల్ల శాలువా కప్పేసుకుంది. ఎటు చూసినా నల్లటి చీకటి. కీచురాళ్లు కూడా మూడంకె వేసేశాయేమో ఎక్కడా ముచ్చటగా శబ్దమైనా లేదు. వొడ్డునున్న చెట్లు ఇందాకటి వరకూ టపాటపా కన్నీటి లాగ వర్షపు బొట్లు రాల్చి రాల్చి... అలసిపోయాయో మరి విసుగెత్తి పోయాయో... అవీ నిద్రపోయాయి.

రాత్రి... చీకటిగా ఉంది.

రాత్రి... ప్రశాంతంగా ఉంది.

నిండుగా — నిశ్శబ్దంగా పారుతున్న ఏరుకెందుకో భయమేసింది. ఈ ప్రశాంతత అంతా — రాబోయే తుఫానుకి హెచ్చరిక కాదు కదా?

అటువైపు — ఊరు నిదురపోతోంది.

నిజంగా నిదురపోతూందా? నిద్ర నటిస్తూందా? ఏమో కరంటు పోయిందని నిజంగానే నిద్ర పోతూందేమో ఊరు. కాని... ఊరిలోని... ఇద్దరికి నిద్ర రాకూడదే.

ఏరు ఉలిక్కిపడింది.

వారి గుసగుసలూ వింది. అందుకే ఇప్పుడీ గుండెలలో దడ.

మాధవాచారంటే — పూజారి కొడుకు. పల్లె — పట్నం పోకడలు ఎంత సంతరించుకుంటూ వొస్తున్నా — వైష్ణవాలయం వేపు... ఊరి బొడ్డునున్న విష్ణుకోవెల వేపు కన్నెత్తి చూసే... కుటిలాలోచన చేసే — ధయిర్యం ఎవరికీ రాలేదు. కోవెలంటే పూజారి తప్పుడుకదా. అందులోనూ విష్ణుమూర్తి నివాసమాయె. తీపి తీపి నేతి నేతి ప్రసాదాలకూ వైభోగానికీ ఏం కొదువ? ఆ స్వామి ప్రసాదం తినీ తినీ తియ్యని రూపమూ; ఆ నేయి తాగి తాగి నున్నని మెరుపులా శరీరమూ సంపాదించుకున్నాడేమో మాధవాచారి. లేకపోతే అంత చక్కని మగవాడా! సాధ్యమేనా? సంభవమేనా? మగవాళ్లకే మనసు చెదురదీసే ముగ్ధమనోహరుడే కాదూ మాధవుడు? కాకపోతే ఆ దేవుడు మాధవుడు నల్లన... ఈ పూజారి కొడుకు... మానవుడు... మాధవుడు... మహా తెల్లన!

అందుకేనేమో అహల్య అలా తొందరపడింది. ముందూ వెనుకా ఆలోచించలేకపోయింది. కన్యా వరయతే రూపం. అందగాడు ఎదురయితే ఆడపిల్ల మనుసు నిలిచేనా! వయసు నిలవనిచ్చేనా? తానెవరో అతనెవరో తెలియనిచ్చేనా తెలుసుకునే వ్యవధి విరామమూ ఇచ్చేనా వ

**నీవు కులం తక్కువ యాసవింటూ.. పతనమౌతావా! ఆహార... విహార... ఆచార.. సంప్రదాయాలు వేటికీ పొంతన కుదరని... ఆ అధమ కులజురాలితో వివాహమే కాదు... మానసిక సంపర్కం కూడా నేను భరించలేను**

ఏమౌతుంది? నల్ల చందనంతో అందమైన అమ్మాయి బొమ్మని చేసి... ఆపాద మస్తకమూ సౌందర్యపు పూతపూసి, యౌవనపు వొంపులు నింపి, సౌష్టవపు సొంపులు కూర్చి... వయసయిన మగవాడ కంట పడేస్తే—

అతనికి మతి పోకేమౌతుంది? వలపు వెల్లువలో వివేకం వివేచనా పూచికపుల్లల్లా కొట్టుకు పోకేమౌతాయి? అందునా—

అంతా యింతా అందమా అహల్యది! సాటి ఆడదే అసూయతో కంటి నిప్పులు చెరగదూ ఆమె నొకపరి ఓరకంట చూస్తే? నలుపే అందం సుమా అని చెప్పడానికే కాదూ దేముడామె వొంటికి నలుపు పూశాడు? నాటి నల్లనయ్యదే నీలిదేహం... నేటి అహల్యదే నీలి వొళ్లు.

కారు మేఘాన్ని కాంచిన మగ నెమలి పురివిప్పకుండా నిలవరించుకోగలదా? వయసూ... వాతావరణమూ ఊదరగొట్టెయ్యవూ? ఊపిరి సలుపుకోనిస్తాయా? ఉక్కిరిబిక్కిరి చేసెయ్యవూ?

అహల్య — కారు మేఘమే. మాధవుడు — మగ నెమలే.

అందుకే — ఏటి వొడ్డున... సుర పొన్నల నడుమ... గుబురు పొదల మాటున గుసగుసలూ... కౌగిలింతలూ... ఉదయం.

ఎంత చక్కని దృశ్యమది!

తెల్లని కృష్ణుడు — నల్లని రాధను కౌగలించుకున్నట్లు. చిత్రంగా.

మెరుపూ మేఘమూ ఒకదానిలో ఒకటి లీనమౌతున్నట్లు — మిధున చిత్రం లాగ — విచిత్రంగా.

ఒక క్షణం ఆగింది — ప్రవహించడమూ పరుగెత్తడమూ మాని... వాళ్లిరువురిని అలాగ... కన్నుల పంటగా చూసి... ధన్యమయేందుకు.

ఆ గుసగుసలు కూడా వీనుల విందుగా విని మురిసి పోవాలను కుంది కానీ... వెర్రెక్కి పోయినట్లు హోరుగాలి. విననిస్తేనా?

దేనికో ఆ గుసగుసలు? ఎందుకో ఆ రహస్య మంతనాలు? ప్రేమవూసులే అయితే — ప్రమాదం లేదు. ఇంకా ముందుకడుగు వేయబోతేనే...

ఏరు వొణికిపోయింది.

ఏటి గుండె దడదడలాడింది.

నీటి కడుపు దేవినట్లయింది.

ఏరు భయంతో కంపించిపోయింది. ఈ రేయి ప వ్యంగా తెల్లవారేనా? ఏ ఉత్పాతమూ ఉపద్రవమూ జరగవు కద? ఊరు ఏ అఘాయిత్యమో తలపెట్టే ఏ అమానుషమో చేయదు కద?

చేయదేమో... కాలం మారలేదూ? మనుషులు ఎదగలేదూ?

ఇరవయ్యేళ్లవుతుందా? ఊ... సుమారుగా అంతకాలమూ అయ్యే ఉంటుంది. ఓ యేడటో ఓ యేడిటో...గా.

ఇరవయ్యేళ్ల క్రిందటి...

ఆ రాత్రీ యిలాగే. చీకటి... చిక్కని నిశ్శబ్దమూ. ఎందుకో తెలియకుండా గుండెలో గుబులూ దిగులూ.

తన మానాన తను ప్రవహిస్తూంది. ఆగితే ఏమౌ తుందో అన్నట్లు. ఆకాశంలో చుక్కలో చందమామో

ఉదయం... అవతలి వొడ్డున... సురపొన్న గుబురు పొదల మాటున... పగలే చీకటిమాటున... చుట్టు పక్కల... ఏటి వొడ్డున ఎందరున్నా ఏకాంతంలో తను చూడలేదూ చేతిలో చేయివేసుకున్న మాధవాచారినీ, అహల్యనీ?

ఓరకంట వారిని చూడనూ చూసింది; ఒకింత లవు?

అహల్య సరే. ఆడ పిల్ల. సంస్కారమే తప్ప విద్య లేనిది. ముందు పడిన... మనసు పడిన... మొగవాడినే తప్పు... ఆ వెనుక పొంచి ఉండొచ్చునన్న ముప్పును కానలేక పోయిందనుకున్నా—

మాధవాచారి కేమయింది?

ఉంటే ఆదారి వేరు. ఊసులు చెప్పుకుంటూ గడపొచ్చు. వెలుగూ వెన్నెలా ఉంటే తనకీ భయం ఉండదు. ముంగిలాటి చీకటంటే తనకీ వొళ్లు వొణుకుతుంది. అందులోనూ నిన్న రాత్రి కొండల్లో పెద్దవర్షం పడిందేమో. — తనకీ పోటొచ్చింది. నీరంతా కలకబారి... గుండె కలత చెందింది.

నిశ్శబ్దంగా తను పారుతూంటే—

నిశీధి ముదరసాగింది అవతల... ఊరివేపు.

ఊరంటే అదేమైనా దూరమా, భారమా? ఏరుకీ ఊరుకీ నడుమ నూరు బారలు. కాకపోతే... మహాలయితే... ఆపైన మరో నూరడుగులు. అంతేగా. ఊరిళ్ల కబుర్లు తనకి వినపడుతూనే ఉంటాయి అడపాతడపా. గాలి మోసుకురాదూ?

అలా విన్న కబురే అదీని.

గాలి అల చెవిని వేసి చక్కాపోయింది. అది... ఆ సంగతి... ఎంత వింత అని! ఇంకెంత విడ్డూరమని! మొదట తను నమ్మలేకపోయింది. గాలీ! నీవన్నీ వొట్టి గాలి కబుర్లే అని కొట్టి పారేసింది. పోయి పని చూసుకోమంది. వొదిలిపెడితేనా గాలి? వొదిలి వెళితేనా?

చెవిలో ఒకటే జోరూ హోరూ.

"పంతులుగారబ్బాయి... పౌరోహిత్యం పంతులుగారబ్బాయి... పూర్ణ చంద్రుడు తెలుసుకదా"

"నాకు తెలియకేం? పౌరోహిత్యం పంతులుగారు వేదపండు. దినదినమూ ఉదయమూ సాయంత్రమూ సంధ్య వార్చేందుకు వొచ్చేది నా దగ్గరకేగా? ఎంత చక్కని కంఠం ఆయనిది! ఆయనిది సంస్కృతం నిండిన గొంతేమో. మామూలు మాటలే ఆడినా మంత్రాలు చదివినట్లే ఉంటుంది. ఎన్నెన్ని మంత్రాలు వింటానని! గ్రహణం నాడయితే నా పుణ్యం మరీ పండుతుంది".

"ఆగాగు. పరవశించి పోకు. సంస్కృత మంటేనే సంగీతం అంతర్లీనంగా ఉండే భాష. కోయిల తియ్యగా కూస్తుందనడమే పౌరోహిత్యం పంతులుగారి కంఠం కమ్మగా ఉంటుందనడం. ఆ వేద పండుగారి ఏకైక పుత్రరత్నమే — పూర్ణచంద్రుడు".

"ఔనులే. నీకు తెలుసా విభూది పండుని. కొత్తవాళ్లని గురించిలాగ చెప్పకు. ఊరి బ్రాహ్మణులందరూ దినదినమూ నీ నోట మునిగే వారే".

"ఎంత గర్వం! ఔనులే. అది నీకు తగును. కాని... రేపటినుంచి... రేపటి సూర్యోదయం నుంచి నీకింత గర్వం మిగలదేమో!"

ఉలిక్కిపడింది ఏరు. "ఏం?"


"ఆ పూర్ణచంద్రుడు... ఇరవయ్యేళ్ల ప్రాయం వాడు... ఇరవై వసంతాల యౌవనపువాడు — మనసుపడ్డాడు!"

"ఎవరి మీద?"

"మల్లిక మీద!"

"మల్లికంటే?" గుర్తు చేసుకోబోతూనే నోరు జారింది ఏరు.

"మరి సంజెవేళ... వొళ్లు కడుక్కుందుకు రాదూ నీ దగ్గరకి రోజూ? పొలం పనులు చేసి... వొంటి కంటిన మట్టి కడుక్కుందుకూ... వంటకి కూటికుండతో నీళ్లు పట్టుకెళ్లడానికీ... పదిహేడేళ్ల చిన్నది...



పొద్దువాలుతుండగా వొస్తుందే... ఆ అందగత్తె. అమ్మపోగా... అయ్యచేతుల్లో పెరుగుతూ... ఆ పనీ ఈ పనీ చేసుకుని తండ్రికి తిండి పెట్టే యానాదిది!"

"ఎంత అందమయినది! ఎప్పుడూ అనుకోడమే ఆమె నా దగ్గరికి రాగా. నా ఏటిలో మల్లిక ముఖం చేసుకుంటూంటే నా గుండెల్లో నల్ల చంద్రుడు బొమ్మ మాసుకుంటున్నట్లే అనిపిస్తుంది..."

"నీ సొద ఎవరిక్కావాలి? వాళ్ల సొద విను"

"ఏమయింది వాళ్లకి?"

"పొలంలో పనిచేసుకుంటున్న మల్లికని... యానాది మల్లికని... వేదపండు... పౌరోహిత్యం పంతులు గారబ్బాయి పూర్ణచంద్రుడు... విభూదిపండు వలచాడు. మోహించాడు... ప్రేమించాడు. చేనులో పని చేసుకునే దాన్ని చేరువగా మనసులోకి తీసుకున్నాడు".

"ఏం తీసుకుంటే?"

"మనసులోకి తీసుకుని ఊరుకున్నాడా? ఊహూ మనువాడతా నన్నాడు".

"ఏం అంటే?"

"పెద్దలూరుకుంటారా?" విసుక్కుంది గాలి.

"ఊరుకోక ఉరేట్టుకుంటారా? పెట్టుకోమను. వయసయిన కుర్రాడూ వయసయిన కుర్రదీ వలచి వలపించుకుంటే వివాహం చేసుకుంటామంటే తప్పేముంది? వీళ్లు... పెద్దలెందుకూ రుసరుస లాడుకోడమూ గింజుకుపోడమూ?"

"వాళ్లు మనుషులు కనుక. మనుషులంటే నీలా నీరూ కాదు, నాలా గాలి కాదూ కనక. పెద్ద మనుషులు పెద్ద మనుషులంటే ఉరిపెట్టుకోరు. ఉరి పెడతారు."

"ఎందుకూ?" తెల్లబోయింది ఏరు.

"ఎందుకా... ఎందుకంటే... ఆ వేదపండుగారి మాటలు విను..." ఒక్కసారి గాలి సుడి తిరిగింది... తనలోపలి... లోలోపలి... ఏవోవో బయటకుతీసి... ఎంచి... అందివడానికి యత్నం చేస్తున్నట్లు.

"వర్ణ సంకరం నేను సహించను. పూర్ణచంద్రుడూ! పవిత్ర బ్రాహ్మణ్యం మంటగలిపే ఈ దుర్బుద్ధిని మానుకో. ముప్పొద్దులా స్నానం చేసి... సంధ్య వార్చి తప్ప ఆహారం ముట్టని నీ పవిత్ర దేహం యానాది స్త్రీ స్పర్శించడమా! సంస్కృత సమన్వితమైన భాషనుచ్చరించే నీవు – కులం తక్కువ యాస వింటూ... పతనమౌతావా! ఆహార... విహార... ఆచార... సంప్రదాయాలు వేటికీ పొంతన కుదరని... ఆ అధమ కులజురాలితో వివాహమే కాదు. మానసిక సంపర్కం కూడా నేను భరించలేను. ఆమెను మరచిపో. రేపే మన బ్రాహ్మణులమ్మాయిని ఆ యానాది దానికంటే వెయ్యి రెట్లందమైన – కులస్త్రీని నీకు వివాహం చేస్తాను".

అది వేదపండు కంఠం. దాన్నిండా ఆవేదన... అభ్యర్థన... ఆజ్ఞ.

"క్షమించండి నాన్నగారూ!" రామునిదీ ప్రేమదీ ఒకటే బాణం. మల్లికకు మనసిచ్చిన పూర్ణచంద్రుడిది వొకటే సమాధానం.

"పుత్రాదిచ్ఛేత్ పరాజయం. కాని... ఈ విషయంలో మాత్రం నేను పరాజితుడినీ కాలేను. నిన్ను విజయుడినీ గావించలేను. ధర్మో రక్షతి రక్షితః ధర్మ భ్రష్టతను నేను భరించలేను. మన – బ్రాహ్మణ జీవితానికర్థమూ పరమార్థమూ ధర్మరక్షణే. కనుకనే మనలని ధర్మం రక్షిస్తూంది. వర్ణ సంకర మంటే ధర్మ భ్రష్టతే."

పూర్ణ చంద్రుడు తలవొంచుకుని వెళ్లిపోయాడు. అతనికి... మల్లిక ప్రేమలో తల మునకలయిన ఆ యువకునికి తెలియదు– జరగబోయేది.

సాయంత్రం – అగ్ర కులాలవాళ్లు అత్యవసర సమావేశం జరిపారు రహస్యంగా. మంతనాలు సలిపారు. ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. చీకటి పడేవేళ – నారయ్యకు వర్తమానం పంపారు.

"ఇది నీ కూతురు చేసిన నేరం. దీనికి శిక్ష – మమ్మల్ని విధించమంటావా, నువ్వు విధిస్తావా?" ఐశ్వర్యమూ... అధికారమూ... అగ్రకులమూ అన్నీ అమరిన పెద్ద అడిగాడు సూటిగా.

"నా కూతురు తప్పే చేసింది. అందుకు మరో మాట లేదు. నావద్దనయినా. శిక్షేమిటో చెప్పండి. ఊరొదిలి పోయేమా?" వినమ్రుడై అడిగాడు మల్లిక తండ్రి నారయ్య గద్గదిక కంఠంతో.

"ఏమిటి! ప్రేమించుకోడం నేరమా!" అడ్డు తగిలింద మాయకపు ఏరు. గాలి విసుక్కుంది. "వాళ్ల – మనుషులని చెప్పలా?" అనేసి – విసురుగా వెళ్లిపోయిందెక్కడికో.

అంతే. ఇంక ఏటి గుండెలో గుబులూ దిగులూ. దానికితోడు చినుకులూ చీకటి. సగం సగం చెప్పిపోయింది పాడుగాలి. ఏమిటా శిక్ష? ఎవరు విధిస్తారు? ఎవరికి విధిస్తారు? ఏ నేరానికా శిక్ష? ప్రేమే నేరమా? అయితే మల్లికకే ఎందుకు శిక్ష? పూర్ణ చంద్రుడికి శిక్ష లేదా?

ప్రశ్నలు... ప్రశ్నలు... ప్రశ్నలు... ఏమిచేాతుంది?

ఏరుకి కాలూ చెయ్యి ఆడడం లేదు. అటునుంచి కొండల మీదపడిన వర్షానికి పోటొస్తూంది. ముందుకురకమని వెంట తరుముతూంది. అంతా బురద బురద చేసి వొదులుతూంది. అసలే కలకబారిన ఏటి మనసుని. ఎలాగో నిలదొక్కుకుంటూంది. ఏదో జరుగుతుంది కచ్చితంగా అని కచ్చితంగా తెలిసి ఆ జరిగేదేమిటో ఎప్పుడో తెలియకపోవడం ఎంత చిత్రహింస!

ఎలాగో అర్థరాత్రి వరకూ భరించింది. నిరవనిశీథి... నిశ్శబ్దం. గట్టుమీద... రెండు మానవాకృతులు. ఎవరో ఊహించుకుని ముచ్చటపడింది. ఇంకెవ రొతారియు వంటి వేళ ఇలా రావడానికి? మల్లికా... పూర్ణచంద్రుడూ కాక పల్లానికి నీరురికినట్లు పడుచుగుండెల మధ్య ఉబికిన ప్రేమను ఊరువల్ల కాదు పొమ్మంది. అందుకని ఆ ప్రేమికులు ఊరు విడచిపోతున్నారు. అంతేకదా కథ? అని నవ్వుకుంది. వాళ్ల నాశీర్వదించడాని కాయత్తమౌతూంటే

"మల్లికా!"

"అయ్యా!"

"పెద్ద కులం వాణ్ణి ప్రేమించి తప్పుచేశావు. అందుకు ఊరు శిక్ష వేసింది".

"శిక్షా!" ఉలిక్కిపడింది. అది మల్లిక గొంతు.

"అంతకీ ఊరొదిలి పోతామన్నాను. భూమ్మీద నువ్వెక్కడుంటే అక్కడికి ఆ పడుచువాడు




దైర్యం

"నిన్న మార్కెట్టుకి అంత జనంలో దైర్యంగా ఎలా వెళ్లగలిగావు అడిగింది నటి పార్వతి తోటి నటి కుసుమని.

"ఓ అదా? ఏముంది వెరీ సింపుల్ మేకప్ లేకుండా వెళ్లాను" తక్కున చెప్పింది కుసుమ.

ఇందుకూరి కృష్ణారావు
(విజయనగరం)



## అలవాటు

నేను పుట్టింటికి వెళ్ళొచ్చేసరికి "ఏ అడ్రస్సులో సిగరెట్ అలవాటు చేసుకొన్నారు" అన్నారు మరిదిగారు మాయింటా ఒకటికి రెండు కాలుస్తున్నారేం అంది అంటాన్.

"అప్పుడంటే పరిహాస్యం తట్టుకోలేక మొదలెట్టాను. ఇప్పుడు నీ సాధింపు వినలేక సిగరెట్స్ పెట్టెంపు తాగుతూ రిలీఫ్ పొందుతున్నాను" అన్నారు పాపారావ్.

వి. హిరణ్మయీదేవి

(హైదరాబాద్)

పరుగెత్తుకొస్తాడని..." అతని కంఠంలో వణుకు.

"పరుగెత్తు కొస్తాడని...?" ఆత్రంగా అడిగింది మల్లిక. అప్పటికే ఆమే, నారయ్యా మోకాలి లోతునీటిలో... ఏటిలో ఉన్నారు.

ఆమె ప్రశ్నకు జవాబు

కత్తివేటు. వేట కత్తితో ఒక్క వేటు. గురితప్పని కత్తివేటు. అమ్మా అనయినా అనలేదు మల్లిక. అయ్యో అనయినా అనలేదు. రెండు ముక్కలయిపోయింది. రక్తాలు కారింది.

ఏరు భయపడి వణికిపోయింది. జాలితో గుండె నీరయింది. మల్లిక తల... మొండెమూ... జుగుప్సతో ఆవరించింది. ఆ రక్తం తన ప్రవాహంలో కలుస్తుంటే చెంబేలు పడింది.

ఏం ఖర్మని తిట్టుకుంది ఊరినీ, ఊరివారినీ. ఏం కులాలు పడుచు ప్రేమ ప్రాణాలు తియ్యడానికి అని ఏడ్చింది మనసులో. సముద్రంలోని ఉప్పురాయినీ ఎటువంటి పెట్టుకాయనీ తెచ్చి ఊరిలో ఊరగాయగా కలిపే మనుషులు కులాల మతాలంటూ తాము కలవలేక పోవటం ఏం కండో తెలిపి తప్పించేమిటని ఏమనుక్కుంది. కొట్టుకుంది. ఇన్నాళ్లయినా... ఇన్నేళ్లయినా... ఆ మల్లిక ఇంకా మరపురాకుండా తన గుండెలో నిలిచేవుంది... గాయం మానినా మచ్చ మిగిలినట్లు.

మళ్లీ ఈ రాత్రి... అచ్చంగా ఆ రాత్రి లాగే ఉంది.

ఏమిటో భయపెడుతున్నాయి చీకటి, నిశ్శబ్దమూ. ఆ రైతు ఉదయం స్పష్టంగా మాసిన సన్నివేశం. అందుకే ఏమవుతుందో ఏ ప్రమాదం జరుగుతుందని ప్రతిరోజూ ఈ భయం.

చెప్పవా! ఈ రాత్రి ఎప్పుడెంతా త్వరంగా తెల్లారితే... నేను మొయిద్దామనుకొంటే

"ఏరూ! ఓ ఏరూ!" పిల్చిన గొంతు.

"ఏమిటి?" పలుక్కుంది.

"నేనే. గాలిని."

"ఏం?" పలకరించింది. ఆనాటి యిలాగే వచ్చింది పాడుగాలి?

"ఏమీ తోచక. ఊసులాడుకుందామని"

"ఏం ఊసులున్నాయిలే ఈ అర్ధరాత్రి..."

"ఎందుకు లేవూ? నువ్విది విన్నావా?"

"ఏది?"

"పూజారి కొడుకు మాధవుడు లేడూ.."

"ఉన్నాడులే. మహావక్కానివాడు"

"అహల్య కూడా ఉందికదా, అందాల చిన్నది? హరిజన గూడెంలో పెద్ద పాక. మాల పిల్ల."

"కులాలెందుకులే."

"నీకూ నాకూ అక్కర్లేకపోతే సరా? మనుషులకి కావ ఆలిసనవే"

"నేన్నమ్మను"

"అప్పుడూ నమ్మేవు కావు. మల్లికనీ పూర్ణ చంద్రుడినీ కులాలు ప్రేమించుకోనివ్వవూ. పెళ్లి చేసుకోనివ్వవూ అని నేనంటే"

"అదేనాటి మాట?"

"ఈనాటికీ అదేమాట."

"ఏం కాదు. ఆ నాటికీ ఈ నాటికీ మధ్య ఇరవయ్యేళ్ల ఎడముంది.

ఈ ఇరవయ్యేళ్లలోనూ..."

పలుక్కున మాటలలో దూరింది గాలి "చాలా మార్పులొచ్చాయంటావు. అంతేనా?"

"ఔను. పల్లె గ్రామం అయింది. నేడో రేపో పట్నం కూడా అయిపోతుందేమో.

"ఊయిందొతుంది. ఎందుక్కాదూ?" ఎకసెక్కమాడింది గాలి.

"బడొచ్చింది. చదువులొచ్చాయి."

"ఊరికి చీకటి నొక్కితే వెలుగులిచ్చే విద్యుద్దీపాలూ వచ్చాయి. చీటికీమాటికీ కొత్త కొత్త పార్టీలొచ్చా యి."

"ఆఫీసులు రాలేదూ?"

"ఎందుకు రాలేదూ? ఆఫీసులూ వచ్చాయి... ఎన్నికలూ వచ్చాయి... వీటితో పాటే ముచ్చట్లూ రేపన్ని రాజకీయాలూ వచ్చాయి. కాని... ఏరూ! మాట... అప్పటికీ అలాగే ఉంది ఆ మనుషుల లాగే మారకుండా. అన్నట్లు నీకు పంతెన వేస్తారేమో తెలుసా?"

"నిజంగా తెలియదు. నాకు వంతెనెందుకూ? నేనేమి ఒకరిని పొట్టబెట్టుకునే పాపిష్టి ప్రవాహాన్ని కానే! ఎప్పుడో ఇలా వర్షాకాలంలో... ఏటికొక రోజో రెండ్రోజులో... అదీ కొండల మీద పెద్ద పెద్ద వర్షాలు పడితే తప్ప వరదయినా రానే. బురదయినా కానే. నా కెందుకు వంతెన?"

"వొడ్డాణంలా ఉంటుందనేమో. మనుషులంతే. అర్థమవరు నీకూ నాకూ."

"నా నీరు తాగి... నాలో స్నానాలాడే నా మనుషులు నా కర్థమవతారులే."

"ఏం అర్థమయ్యారు మహా? అయితే చెప్పు. అహల్యా మాధవుడూ ప్రేమించుకున్నారు కదా? ఏమవుతుంది?


"ప్రేమించుకుంటే ఏమవుతుంది? పెళ్లవుతుంది."

"మరి మల్లికకీ పూర్ణచంద్రుడికీ ఎందుక్కాలేదు?"

"మాటికీ మాటికీ పాత గాయం రేపకు. చెప్పానుగా, అప్పటికీ ఇప్పటికీ చాలా మార్పు... అభివృద్ధి వొచ్చిందని ఊరిలో. ఆనాటి తరువాత మళ్లీ అలాటి సంఘటన. దుస్సంఘటన జరిగిందా?"

"నేరం చేయకపోతే శిక్షెందుకుంటుంది? మల్లికకేమయిందో తెలిసి ఏ అమ్మాయి ప్రేమలో పడలేదు. ప్రేమ లేదు కనుక పంపదాలూ లేవు. వావుని మాసి బలుపనుకోకు. పెద్దలింకా మల్లిక కథను చిలవలూ పలవలుగా చెబుతూనే ఉంటారు పిల్లలకి. అది అన్యాపదేశంగా. కులాంతర ప్రేమలని బూచిని చేసి భయపెట్టడమన్న మాట."

"నేన్నమ్మను. ఇంకా ఈ కాలంలో... ఊరింత ముందుకెళ్లాక... ఈ కులాలూ కులాంతరాలూ కీళ్ల సడలిన కాళ్ల విరిగిన ముసుసలులు కాలేదంటే. మూలంకిపోలేదంటే. అంతెందుకూ? నాకిక్కడ పూజారి స్నానం చేస్తాడా. అదిగో... అక్కడ మాల మాదిగలు వొళ్ల కడుక్కుంటారు. వాళ్లా వీళ్లా ఏరు బారల ఎడములో నీళ్లు పట్టుకుంటారు. రాముకోవెలలోకి రాముదాసు వెళ్తున్నాడుగా? రాముదాసు మాల కాదూ? పూజారి బ్రాహ్మణుడు కాదూ? మరి శఠగోపం పెట్టడం లేదూ?"



"నీకు చెప్పలేం. నీ మనసుకెంత తోస్తే అంతేగాని ఎదుటి వాళ్లెంత చెప్పినా ఒక్క ముక్క వినిపించుకోవు. ఉండు... నీకే తెలుస్తుంది. ఆ... జాగ్రత్తగా చెవియొగ్గి వినుకో. ఆ మాటలు పెంచలయ్యవి. పెంచలయ్యంటే అహల్య తండ్రి. అంటే హరిజనుడు. నీ కోసమే అతనప్పుడూ అప్పుడూ అన్న మాటలు మూటలు కట్టి ఉంచాను"

ఒక్క క్షణం విరామం.

గాలి మూటలు విప్పినట్లుంది. మాటలు!

ఆ కంఠం పెంచలయ్యది. "అమ్మాయ్... అహల్యా! ఏట్నువ్వెవరో కుర్రాడితో ఊసులాడుతున్నావట?"

"..."

"ప్రేమించావా?"

"..."

"ఏటి ఏటీ మాట్లాడవు. మేకన్నరికిన కత్తిలాగ. సెప్పు.. నేన్నీ అయ్యని. నీ బాగూ వోగూ కోరేవోణ్ని. నువ్వు నా బొట్టివి. నేన్నీకు తీపే పెడతాను కాని చేదు మింగించను. కాపాడే కన్నతండ్రినే కాని కాటేసే యిషపునాగుని కాను. సెప్పు... ఆడు... ఆ కుర్రాడు... బ్రాహ్మండటగా?"

"ఊ... ఆరు – బామ్మర్లే."

"అయ్యో కూతురా! ఎంత పన్జేశావే!"

"ఏటయిందయ్యా అలా తల పట్టుకున్నావు?" కంగారు పడిందహల్య.

"తల పట్టుకోక ఏంచేసేది? నువ్వు చేసిన పనికి. నా కడుపున.. మెంబరు కడుపున... ఎస్సి (ఎస్.సి) వోడి కడుపున పుట్టి ఎంత తెలివి తక్కువ పన్జేశావే! ఊ... పోన్లే... ప్రేమేగా... పర్లేదు. ప్రేమకేటుంది..."

"అయ్యా!" ఆత్రత నిండిన కంఠం – అహల్యది.

"ఈ చేపన ప్రేమది మరచిపో. తుడిచెయ్. మరొకళ్లనెవళ్లనేనా ప్రేమించు. పెద్ద కులాలవాళ్లని తప్ప ఎవర్నైనా సరే. నీ ఇష్టమొచ్చిన వాడిని ప్రేమించు. నేను కాదంటే... పెళ్లి చెయ్యనంటే... చెప్పిచ్చుకొట్టు..."

"అది కాదయ్యా! ఆయన నాకోసం కులం వదులుకుందు క్యాడా సిద్ధంగా..." పకపకా నవ్వాడు పెంచలయ్య.

"కులం కాకపోతే ఇంకేటుందని ఆ బ్రాహ్మడి దగ్గర వొదులుకుందుకు? ఆళ్లగ్రహారాలు (అగ్రహారాలు) లాగేసుకున్నారా? ఎంత సదుంకున్నా ఉజ్జోగాలివ్వడం మానేశారా? ఆళ్ల బతుకే పీకిపారేసిందా పెబుత్వం? ఓట్ల లెక్కకు తప్ప బామ్మర్లు మనుషుల కింద జమా ఏటి? బాపనోడంటే బాంకులోను కూడా దొరకదే. ఇంకా మనవూ మనవూ జాలిపడి పెళ్లిళ్లా పేరంటాలూ అంటూ పిల్చి నాలుగు డబ్బులిస్తున్నాం కనుక ఏటికి నాల్నెల్లయినా తినీతినకా చస్తూ బతుకుతూ బండి లాక్కొస్తున్నారు కానీ లేకపోతే ఈపాటికే వాళ్ల పని సరి ఐపోను. ఆళ్ల తాతలు నేతులు తాగారేమో కాని ఆళ్లకి మాత్రం నోరెండిపోయింది. ఇయాళే ఆళ్లకేమీ మిగల్లేదు. రేపటి కసలేమీ ఉండనివ్వరు. ఇయాళా రేపూ కూడా మనదేనే. మన ఎస్సీ ఎస్టీ వోళ్లదేనే. చదువులు మనవి. ఉజ్జోగాలు మనవి. పదవులు మనవి. పెబుత్వం మనది. పరిపాలన మనది. అయిశ్వర్యం మన్ది. అదికారం మన్ది.

సూత్తా ఉండు నీ కళ్ళెదుటే – మనం ఎస్సీ ఎస్టీలం. ఊరి మధ్య పెద్దిళ్లలో ఉండి – పెద్దకులం వోళ్లని ఊరి చివర గూడేలలోకి తరిమేసే రోజు రాకపోతదేమో. తాతలు సంపాదించినవి వాళ్లమ్ముకు తింటూ మేకపోతు గాంభీర్యం నటిస్తున్నారాళ్లింకా. మనవాళ్లేమో సంపాదించుకుంటూ బాగుపడుతున్నారు. జోగీ జోగీ రాసుకుంటే బూడిద రాలిందని బేపనోళ్ల దగ్గరేముందనే వొదులుకుందుకు?

ఆ పూజారి కొడుకు తెలివిగా నిన్ను బుట్టలో... ప్రేమ బుట్టలో వేసేసి బాగుపడాలని పన్నాగం పన్నాడు. నిన్ను పట్టి – తను మనలో కొచ్చియాలని ఎత్తువేశాడు. నువ్వాడి పేమ బుట్టలో పడకు. మనోణ్ణి చూసి ప్రేమించు. మనువు చేసేస్తాను. మెంబరు కూతురంటే పెంచలయ్య బొట్టంటే నిన్ను పేమించందెవరు?"

"ఇచ్చిన మనసు వెనక్కి తీసుకోడం నావల్ల కాదయ్యా. మంచో చెడో మనువో – మనసిచ్చిన వారితోనే"

"బేపనోడితో బతుకు మంచికాదే. నే చెబుతున్నా... అన్నీ తెలిసి చెబుతున్నా. నా మాటినుకో. పెద్దోళ్ల మాట వద్దనం మూట..."

"మన్నించయ్యా" ప్రేమకీ, ప్రేమించినవాళ్లకీ ఒకటే మాటేమో.



## ఆమె ఎవరు?

"ఆమె ఏంటి రెండు నిముషాలు మాట్లాడి ఆగిపోయి అటూ ఇటూ చూస్తుంది. ఇంకా ఎవరయినా రావాలా?" అడిగింది పద్మజ.

"కాదులేవే ఆమె టి.విలో వార్తలు చదువుతుంది" సమాధానం చెప్పింది సరస్వతి.

—ములకా అప్పారావు
(బెంగుళూరు)

గూడెం పెద్దలు నలుగురూ గుసగుసలాడుకున్నారని – అటు అహల్యకీ తెలియదు, పూజారి కొడుకు మాధవుడికీ తెలియదు.

"ఐతే ఏమోతుంది? ఏంకాబోతూంది?" కన్నీరొచ్చేసింది ఏరుకి. గుండెల్లోంచి వొణుకూ, దడా భయమూ, బితుకూ.

గాలి నిశ్శబ్దమైపోయింది.

"చెప్పు... ఈ రాత్రి... ఆ రాత్రి మల్లికమలాగ... ఈ రాత్రి అహల్యని..." వొణికిపోతూ వెడలగ్రక్కింది సందేహం.

గాలి నవ్వింది – హృదయ విదారంగా "ఏరూ! నిజంగా నీకేమీ తెలియదు. నీ గుండే... నీ మనసూ వొట్టి స్వచ్ఛం. అంతే..."

"నువ్వు చెప్పరాదూ ఏం జరుగుతుందో?"


"నేవొట్టి గాలిని. త్రికాలజ్ఞురాలినేమీ కాదుగా. అయినా – అంత ఆత్రత దేనికి? జరగబోయేది ఎటూ ఆపలేవు. అదుగో... చూడు... ఎవరో వొస్తున్నట్లున్నారు " వొచ్చినపని అయిపోయినట్లు చల్లగా జారుకుంది గాలి. ఏరు వొంటరిదైపోయింది. ఏరు మనసు నీరయిపోతూంది అహల్యా మాధవుల మీద జాలితో. కాలూ చెయ్యి ఆడడం లేదు ఆ చిన్న ప్రేమికులు తలపుకొస్తూంటే. వాళ్ల ప్రేమకీ... వాళ్లకీ... ఏం

వొచ్చినపని ఐపోయినట్లు చల్లగా జారుకుంది గాలి. ఏరు వొంటరిదైపోయింది. ఏరు మనసు నీరయిపోతూంది అహల్యా మాధవుల మీద జాలితో. కాలూ చెయ్యి ఆడడంలేదు. ఆ చిన్న ప్రేమికులు తలపుకొస్తూంటే వాళ్ల ప్రేమకి... వాళ్లకి... ఏం జరగబోతుందో అనుకుంటూంటే ఏరుకేమీ తోచడంలేదు. అట్టె ఉండిపోయింది చిత్రంలాగ... చేష్టలుడిగి.

అదేక్షణంలో... గట్టు వద్దకు వొస్తున్న మనుషులు.

ఆ వేపుకి వొంగించి ఏరు. అటువేపుకి తొంగిచూసింది ఏరు గుండె చిక్కబట్టుకుని.

వాళ్లు నలుగురు. బలిష్టంగా క్రూరంగా పెద్దవాళ్లు. గూడెం పెద్దలు.



# స్నేహలత

**జి.శ్రీనివాస్**

ఎస్సెస్సీ. వయసు 20 సం.లు సినిమాలు చూడడం, రేడియో వినడం, ప్రకృతి ఆరాధన హాబీలు. కేరాఫ్ వాసు మెడికల్ ఏజెన్సీస్, గాంధీరోడ్, సిరిసిల్లా– 505 301.

**ఆర్.ప్రసాద్**

వయసు 22 సం.లు. ఫోటోగ్రఫీ, పుస్తకాలు చదవడం, కలం స్నేహం హాబీలు. కాటకోటేశ్వరం పోస్ట్, వయా నిడదవోలు, పశ్చిమగోదావరి జిల్లా–534 305.

**ఎస్.జయకర్**

ఇంటర్. వయసు 17 సం.లు కలం స్నేహం, రేడియో వినడం, పత్రికలు చదవడం హాబీలు. కేరాఫ్ ప్రభాకరరాజు, పోస్టాఫీసు, జోగిపేట– 502 270, మెదక్ జిల్లా.

**టి.మధు**

బి.కాం. వయసు 21 సం.లు కలం స్నేహం, సినిమాలు చూడడం, ప్రకృతి ఆరాధన హాబీలు. పికటి బంగళా స్ట్రీట్, పొందూరు–532 284, శ్రీకాకుళం జిల్లా.

**జి.రాజశేఖర్**

ఎ.ఎమ్.ఐ.ఇ వయసు 20 సం.లు చిత్రలేఖనం, స్టాంపుల సేకరణ, సినిమాలు చూడడం హాబీలు. ఇంటి నెం. 22, దురైరాజ్ లేన్, పల్లావం తంగల్, మద్రాసు – 600 114.

**బి.ఆర్.ఎన్.అప్పారావు**

బి.ఎస్‌సి. ప్రథమ. వయసు 19 సం.లు. పత్రికలు చదవడం, కలం స్నేహం హాబీలు. బుద్ధ గంగునాయుడు వారి వీధి. గవరపాలెం, అనకాపల్లి పోస్ట్.

**వై.భాస్కరరావు**

బి.ఎ ప్రథమ. వయసు 19 సం.లు కలం స్నేహం, పత్రికలు చదవడం హాబీలు. బుద్ధరామదాసు వీధి, గవరపాలెం, అనకాపల్లి– 531 002.

**ఆర్.శంకర్**

వయసు 20 సం.లు. పుస్తకాలు చదవడం, సంగీతం హాబీలు. ఇ.ఎ.ఆర్–4, పి.జి.మెస్, ఇండియన్ నావల్ షిప్ శతవాహన, విశాఖపట్నం 530 014.

**బి.శ్రీనివాస్**

ఇంటర్. వయసు 19 సం.లు పత్రికలు చదవడం, పాటలు వినడం, కలం స్నేహం ఇష్టాలు. ఇంటి నెం: 3–6–62, కోటగల్లీ, నిజామాబాద్– 503 001.

**సిహెచ్. శివబ్రహ్మేశ్వరరావు**

వయసు 26 సం.లు. కలం స్నేహం, కామెంట్రీ వినడం, ఫోటోగ్రఫీ ఇష్టాలు. 5/47, అచ్చంపాలెం, శ్రీరంగపురం పోస్టు, కృష్ణా జిల్లా 521 247.

**ఆర్.వెంకటేశ్వరరావు**

బి.ఎ తృతీయ. వయసు 23 సం.లు. పుస్తకాలు చదవడం, రచనలు చేయడం కలం స్నేహం హాబీలు. సన్నాఫ్ రాములు, కేరాఫ్ పి.హెచ్.సి, కొత్తూరు – 532 455, శ్రీకాకుళం జిల్లా.

**జె.మారుతీకుమార్**

ఇంటర్. వయసు 16 సం.లు. టీవీ చూడడం, కలం స్నేహం, పుస్తక పఠనం హాబీలు. సన్నాఫ్ జె.రామకృష్ణ, ఇంటి నెం.4–3–785/4, గిరిపురం, తిరుపతి – 517 501.

**యం.డి.నజీర్‌పాషా**

బి.ఎ ప్రథమ. వయసు 20 సం.లు. కలం స్నేహం పత్రికలు చదవడం, సినిమాలు చూడడం హాబీలు. ఇంటి నెం.8–4–32, రామవరం పోస్ట్, ఖమ్మం జిల్లా – 507 118.

**వి.మల్లేష్ బాబు**

ఎస్సెస్సీ. వయసు 18 సం.లు. ప్రకృతి ఆరాధన, నవలలు చదవడం, సినిమాలు చూడడం హాబీలు. కేరాఫ్ ఎమ్.మురళీశోభన్, సుల్తానాబాద్ – 505 185, కరీంనగర్ జిల్లా.

**ఎమ్.శ్రీనివాసరావు**

బి.ఎస్‌సి. ప్రథమ. వయసు 18 సం.లు. కలం స్నేహం. చిత్రలేఖనం, క్రికెట్ ఆడడం హాబీలు. ఇంటి నెం.9–5–69/ఎ, గుడివీధి, శ్రీకాకుళం.

**వై.గిరిధర్ బాబు**

ఎల్.సి.ఇ స్టాంపుల సేకరణ, వ్యాయామం, రేడియో వినడం హాబీలు. 6–5–471, కాళికమ్మ టెంపుల్ స్ట్రీట్, తిరుపతి – 1.

**ఎన్.కృష్ణమూర్తి**

వయసు 24 సం.లు. సినిమాలు చూడడం, కారమ్స్ ఆడడం, ప్రకృతి ఆరాధన హాబీలు, సన్నాఫ్ సోమయ్య, వెంకటరమణ మెడికల్ స్టోర్స్, తొర్రూర్, వరంగల్ జిల్లా.

**ఆర్.శ్రీనివాసులు**

బి.టెక్. తృతీయ. వయసు 21 సం.లు. కలం స్నేహం. నవలలు చదవడం, సినిమాలు చూడడం హాబీలు. రూమ్ నెం. 5–3–8, రీజినల్ ఇంజనీరింగ్ కాలేజ్, వరంగల్.

**వై.విజయకృష్ణ**

ఐ.టి.ఐ వయసు 18 సం.లు సినిమాలు చూడడం. కలం స్నేహం హాబీలు, జోనాలవారి వీధి, భద్రాచలం – 507 111.

**ఎస్.హనీఫ్**

ఎస్సెస్సీ. వయసు 23 సం.లు కలం స్నేహం హాబీ. డా.నర్సింహం వీధి. భద్రాచలం – 507 111.

**ఎ.శ్రీనివాస్**

ఇంటర్. క్రికెట్ ఆడడం, నవలలు చదవడం, సినిమాలు చూడడం హాబీలు. ఎలిగేడ్ పోస్ట్. కరీంనగర్ జిల్లా 505 525.

---

ఒక మనిషిని అంతపదపా మోసుకునే వాళ్ళాలో, ఇడ్చుకునే వాళ్ళాలో, ఒక్కసారి కింద పడేశారు.

ఏరు గుండె గుబగుబలాడింది.

"ఎంత ధయిర్యం రా నీకు! ఎందుకూ కొరగాని బేవకులంలో పుట్టి నాయాతుర్ని ప్రేమిస్తావా! పెళ్లి చేసుకోబోతావా!"

మాధవుడి కాళ్లూ చేతులూ కట్టివేయబడి ఉన్నాయి.

అతని నోటిలో గుడ్డలు కుక్కబడి ఉన్నాయి.

అతను అసహాయుడూ నిస్సహాయుడూ చేయబడ్డాడు. ఒంటరి గావించబడ్డాడు.

నలుగురూ అతని చుట్టూ నిలుచున్నారు దిగ్బంధం చేస్తున్నట్లు.

"ఇంకెప్పుడూ... మీ కులాలవాళ్లెవరూ... మాకులాల వేపు తొంగిచూడకుండా... పాఠం నేర్పడానికి..." మాధవుణ్ని ఏటిలోకి తీసుకొచ్చారు.

ఆగ్రహమే తప్ప ఆర్ద్రత అర్థంకాని... కాని.. మాటలు.

ఆ కంఠం తెంపబడ్డది.

ఒక్కసారి విశ్వతంగా... వికటంగా విషపు నవ్వులు.

మరుక్షణం

అంత కటికచీకటిలోనూ వారి మధ్య ఏదో మెరుపులాగ మెరిసింది. అంతే.

నూతిలోని గొంతులా.. కంఠం విడిరాలేనట్లు... సన్నగా... నీరసంగా చిన్న అరుపు.

తలా.. మొండెమూ.. వేరయి.. మాధవుడు.. అహల్యా ప్రేమికుడు... అతని ప్రమేయమూ బాధ్యతా లేకుండా బ్రాహ్మణుడైనవాడు. చిప్పున ఉబికిన రక్తం... ఆకాశానికి రక్త తర్పణం చేసినట్లు.. అన్యాయానికి రుధిరంతో అర్ఘ్యమిచ్చినట్లు..

వచ్చిన పని ఐపోయినట్లు వాళ్ల నలుగురూ వెనుదిరిగారు. వాళ్లతోపాటే సారా కంపూ వెనుదిగింది.

వాళ్లతోపాటే క్రౌర్యమూ కత్తీ కూడా వెనుతిరిగాయి. వాళ్ల వెళ్లిపోయారు.. చీకటిలో కరిగిపోతూ.

ఏరు ఏడుస్తుంది.. బిడ్డా! నా బిడ్డా! ఎంతపని జరిగింది! ఎందుకు ప్రేమించావు నాన్నా కులం తప్పి!... అయ్యో! నీకు నేను ముందుగా చెప్పలేకపోయాను. నిన్ను రక్షించలేకపోయాను. మనుషులు ఎదిగారనుకున్నాను. ఇంకా కులం పట్టుకుని గబ్బిలాలల్లే వేలాడుతూనే ఉన్నారనుకో లేకపోయాను. నా అజ్ఞానంతోనూ అమాయకత్వంతోనూ నిన్ను బలిపెట్టేశాను. అయ్యో!"

మూగగా... ఆ మాధవుడి తలనిమురుతూ.. మొండాన్ని రాస్తూ.. రక్తాన్ని చూస్తూ... రోదించసాగింది ఏరు.

ఏరుకెక్కడలేని కోపమూ వచ్చింది ఇంత గుండెల్లో ఆర్ద్రత పూర్తిగా ఇంకిపోయాక.. ఇగిరిపోయాక.

చావు కులం చూడదు. యముడినందుకే సమవర్తి అంటారు. మనుషుల డబ్బు... గొప్పతనం.. అధికారం.. దేనినీ లెక్కచేయడు.

చావు కక్కరలేని కులం బతుకెందుకు? బతుకులాటి ప్రేమకెందుకు? ఒక్కసారి వరదతో ఊరుని ముంచేద్దామా గుణపాఠం నేర్చుకునేలా అనుకుంది ఆవేశంగా. కాని.. ఆ ఆగ్రహం ఎలాగ వరదలో ఇట్టే ముంచుకొచ్చిందో అలాగే అంతలోనే తీసేసింది.

మనుషులంటే... ఊరంటే.. నాకు ప్రేమ. నేను వాళ్లనేమీ చేయలేను నా చేతులతో.. అనేసుకుంది. మనసుకి హాయిగా నిర్మలంగా అనిపించింది అయితే..

ఏ చీకటిరాత్రో... మక్కలూ చందమామ లేని ఒంటరిరాత్రి... తుఫాను వచ్చేలాటి నిశీధి ఏరు నెమరేసుకుంటూనే ఉంటుంది ఆ గాథలని.

*